తొలి పూజకు సర్వం సిద్ధం

• నేటి నుంచి లక్ష్మీగణపతి దేవాలయంలో నవరాత్రి ఉత్సవాలు • జోన్ పరిధిలో ముస్తాబైన గణపతి, ఇతర దేవాలయాలు



చిక్కడపల్లి: ఏ పని తలపెట్టినా విఘ్నాలు రాకుండా ఉండేందుకు విఘ్నేశ్వరుడిని కొలుస్తారు. భక్తులు వివిధ రూపాల్లో ఉండే వినాయకులను పూజిస్తారు. మన పురాణల్లో మొత్తం 32 గణాధిపతులు ఉన్నారు. అందులో శ్రీలక్ష్మీగణపతి రూపం ఒకటి. ఈ విఘ్నేశ్వరుడి వామాంకంపై లక్ష్మీదేవి ఆసీనులై ఉంటుంది. ప్రసన్న వదనంతో ఆసీనురాలైన లక్ష్మీదేవి భక్తులకు ఐశ్వర్య అభివృద్ధిని కలుగజేస్తుందని ఆర్టీసీ క్రాస్‌రోడ్డులోని శ్రీలక్ష్మీగణపతి ఆలయానికి వచ్చే భక్తుల నమ్మకం. స్వామివారు అభయ హస్తంతో కోర్కెలు తీరుస్తారని వారు ఎంతో నమ్ముతారు. వినాయక చవితి నేపథ్యంలో దేవాలయాన్ని అలకరించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకుడు కాశీనాథశర్మ తెలిపారు.

◆ అదే విధంగా త్యాగరాయ గానసభ లేన్‌లో ఉన్న ధ్యాన గణేష్ మందిర్‌లోనూ నిత్యం పూజలు ఉంటాయని ఆలయం నిర్వాహకులు తెలిపారు. దోమలగూడలోని రామకృష్ణమఠం ఎదురుగా ఉన్న శృంగేరి పీఠం విజయ గణపతి దేవాలయంలోనూ నిత్యం గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిప్రవృత్తులతో జరుగుతాయని ఆలయ కమిటీ పేర్కొంది.

నేటి నుంచి గణేష్ చవితి పూజలు...

◆ ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజులు నిత్యం ఉదయం సుప్రభాతం బిందె తీర్థం, 8 గంటలకు మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, 9.30 గంటలకు గణపతి హవనం, 11.30 నుంచి స్వర్ణపుష్పార్చన, సాయంత్రం 5.15కు లక్ష్మీగణపతి దేవస్థాన మహిళా భక్త బృందం ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా, శ్రీ విష్ణు సహస్రనామ, లలిత సహస్రనామ పారాయణం జరుగుతాయి. రాత్రి 7.30 గంటలకు పల్లకీసేవ, నివేదన, హారతి, మహామంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ జరుగుతుందని తెలిపారు.

◆ భాద్రపద శుద్ధ చవితి 7వ తేదీన శనివారం సాయంత్రం 6.30గంటలకు కాసుల రాధాకృష్ణ శర్మ శమంతకోపాఖ్యాన ప్రవచనం, స్వామివారిని సర్వాభరణాలో అలంకరించి రాత్రి 7.30గంటలకు నివేదన మంత్రపుష్పం చేస్తారు. 8వ తేదీ సాయంత్రం 5.30గంటలకు ఉండ్రాళ్ల పూజ సుంధూర అలంకరణ, 9వ తేదీ సాయంత్రం 5.30కు బిల్వార్చన గంధం అలంకరణ, 10న సాయంత్రం 5.30 భస్మార్చన విభూతి అలంకరణ, 11న సాయంత్రం 5.30 దూర్వార్చన పుష్ప అలంకరణలో దర్శనమిస్తారన్నారు.

◆ 12న అదే సమయానికి 5.30అన్నపూజ, పసుపు అలంకరణ, 13న శుద్ధదశమి 5.30గంటలకు పుష్పయాగం పాలవెల్లి పందిరి,14న శుద్ధ ఏకాదశి 3.30 మహా లింగార్చన సాయంత్రం 5.30 స్వర్ణాభరణ అలంకరణ, 15న శుద్ధ ద్వాదశి ఫల పంచామృత అభిషేకం సాయంత్రం 5.30 వివిధ పత్ర పూజ, దీపాలంకరణ, 16న సాయంత్రం 5.30కు సకల సుగంధ ద్రవ్య పూజ రాత్రి 8గంటలకు ఎదుర్కోళ్ల కార్యక్రమం ఉంటుందన్నారు.

◆ 17న ఉదయం 10గంటలకు అనంతపద్మనాభస్వామి వ్రతం, సాయంత్రం 6గంటలకు ఉమామహేశ్వరస్వామి కల్యాణం, 18న ఉదయం 9.30 మహాపూర్ణాహుతి–అన్నబలి, 11గంటలకు సత్యనారాయణస్వామి వ్రతం, సాయంత్రం 6.30 గంటలకు రథోత్సవం(తిరువీధి సేవ) పుష్పాలంకరణ , 19న అన్నదాన కార్యక్రమంతో ముగుస్తుంది.



ఆలయ ప్రాసస్తి...

ఆర్టీసీ క్రాస్‌రోడ్డులో సుదర్శన్ థియేటర్ ఎదురుగా ఉన్న స్థలంలో శ్రీలక్ష్మీగణపతి ఆలయం నిర్మించిమని శ్రీకంచి కామకోటి పీఠాధిపతులు చంద్రశేఖర సరస్వతీ స్వామివారు ఆదేశించారు. ఈ పీఠాధిపతి చెప్పిన విధంగా భక్తులు లక్ష్మీగణపతి ఆలయాన్ని 1968లో నిర్మించారు. ఆ తర్వాత క్షీరలింగేశ్వరస్వామి, కోదండరామ స్వామి, ప్రసన్నాంజనేయస్వామి, బాలసుబ్రహ్మణ్య స్వామి ఆలయాలను నిర్మించారు. అదే విధంగా నవగ్రహాల మండపం, హోమ మండపం నిర్మించారు.

భక్తితో కొలిస్తే వృద్ధిలోకి వస్తారు..



లక్ష్మీగణపతి ఆలయంలో 40 ఏళ్లుగా పూజలు చేస్తున్నాను. కంచి కామకోటి పీఠాధిపతులు కోరిక మేరకు ఈ ఆలయాన్ని నిర్మించారు. ఇక్కడి లక్ష్మీగణపతిని భక్తితో కొలిస్తే పేదలు కూడా వృద్ధిలోకి వస్తారని నమ్ముతారు. కోరిన వారికి సిరి సంపదలను ఇచ్చే లక్ష్మీగణపతిగా భక్తులు కొలుస్తారు.

– ప్రధాన అర్చకులు, కాశీనాథశర్మ

మా కష్టాలు పోయాయి..



మా కష్టాలు తొలగిపోయి ఆరోగ్యంగా సంతోషంగా ఉన్నాం. నేను లక్ష్మీగణపతి ఆలయానికి 31 ఏళ్లుగా వస్తున్నాను. భక్తితో పూజిస్తే లక్ష్మీగణపతిని పూజిస్తే ఐశ్వర్యాలను ఇస్తాడు. ఐశ్వర్యం అంటే డబ్బులే కాదు కష్టాలను తొలగించి మానసిక ప్రశాంతతను ఇవ్వడమే. ఇది నా జీవితంలో ఇది జరిగింది. కుటుంబం అంతా ఆరోగ్యంతో సంతోషంగా ఉన్నాం.

– గుండ్ల హరిత, భక్తురాలు

ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి



లక్ష్మీగణపతి ఆలయ నవరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేశాం. భక్తులకు అసౌకర్యాలు కలగకుండా తగిన చర్యలు తీసున్నాం. ప్రతిరోజు ప్రత్యేక పూజలు, హోమాలు, రాత్రి అన్నదానం, భక్త బృందంచే పారాణాలు వంటి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తాం.

– ఈఓ. లక్ష్మారెడ్డి

ప్రభుత్వ నిర్లక్ష్యం.. ఆస్పత్రులకు శాపం

అరెకటిక సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఈశ్వర్ చౌదరి

కాచిగూడ: ప్రభుత్వ దవాఖానాల్లో మందుల కొరత కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని తెలంగాణ అరెకటిక సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు కళ్యాణ్‌కార్ ఈశ్వర్ చౌదరి అన్నారు. సీజనల్ వ్యాధలు విజృంబిస్తుండటంతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందుల కొరత ఆందోళన కలిగిస్తోందని ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బస్తీ దావఖానాల్లో కనీసం బీపీ టాబ్లెట్లు కూడా లేవని, ఎక్స్‌రే కోసం వెళితే మెషిన్లు పనిచయేడం లేదంటూ ప్రైవేట్ ఆసుపత్రుకలు పంపుతున్నారని ఆయన వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం ప్రభుత్వ ఆస్పత్రులకు శాపంగా మారుతుందన్నారు. బీఆర్‌ఎస్ పాలనలో ప్రజల మన్ననలు పొందిన ప్రభుత్వ దవాఖానాలు నేడు ప్రజాగ్రహానికి గురవుతున్నాయని అన్నారు.

టీపీటీఎల్‌ఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: తెలంగాణ ప్రైవేటు టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఘనంగా టీచర్స్ డే ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు టీచర్స్, లెక్చరర్స్‌ను శాలువాలు, మెమోంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి మాట్లాడుతూ... దేశాభివృద్ధి నిర్మాణంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని వారి సేవలను గుర్తించి సత్కరించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన దర్శిని వ్యవస్థాపకులు టి.రమేష్, టీపీటీఎల్‌ఎఫ్ కన్వీనర్ ఏ.విజయ్‌కుమార్, డీఐఈవో వడ్డెన్న, కె.విజయ్‌కుమార్, కె.ప్రభాత్, నర్సింహారావు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి



సుందరయ్య విజ్ఞాన కేంద్రం: ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని రాంనగర్ కార్పొరేటర్ కె.రవిచారి అన్నారు. డివిజన్ పరిధిలోని బాగ్‌లింగంపల్లి శ్రీరామ్‌నగర్ కమాన్, బస్తీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యలపై ఆయన శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే అన్ని సదుపాయాలతో అభివృద్ధి పనులు నిర్వహించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ విషయమై అధికారులకు సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని ఆయన ఆదేశించారు.

జిట్టా బాలకృష్ణారెడ్డి మృతి తెలంగాణకు తీరని లోటు

నల్లకుంట: కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి మరణించడం పట్ల తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి(టీబీఎస్‌ఎస్) సంతాపం తెలిపింది. శుక్రవారం టీబీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు పోచంపల్లి రమణారావు సమితి ప్రతినిధులతో కలిసి మృతుడి నివాసానికి వెళ్లి జిట్టా మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో పాల్గొని యువతను ఉత్తేజ పరిచిన ఉద్యమకారుడి మృతి తెలంగాణకు తీరనిలోటని అన్నారు. ఈ కార్యక్రమంలో టీబీఎస్‌ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ పామరాజు విజయ్‌కుమార్, ఉపాధ్యక్షులు రంగారావు, మంత్రి సునిల్, ఆర్కే దేశ్‌ముఖ్, రామారావు, దుర్గాప్రసాద్, శ్యాంసుందర్ రావు, బాలచందర్, గంప రామారావు తదితరులు పాల్గొన్నారు.


ఇళ్ల స్థలాల సాధనకు ఐక్యంగా ముందుకు సాగాలి

చిక్కడపల్లి: గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో–ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ(జీజీహెచ్‌ఎస్) ఆధ్వర్యంలో శుక్రవారం త్యాగరాయ గానసభలో సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ.. దశాబ్దాలుగా పని చేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు లేక దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని అన్నారు. ఇళ్ల స్థలాల సాధనకు ఐక్యంగా ముందుకు సాగాలన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రితో పాటు మంత్రులు సానుకూలంగా ఉన్నారని అన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ సొసైటీకి ఇళ్ల స్థలాలు ఇవ్వనున్న నేపథ్యంలో తమకూ ప్రకటన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి బొల్లం శ్రీనివాస్, డైరెక్టర్లు వై.రామరావు, జి.వీరేశం, భాస్కర్‌రెడ్డి, మహిళా సభ్యులు నాగవాణి, శాంతి తదితరులు పాల్గొన్నారు.

ఎడ్యూకేషనల్ అసిస్టెంట్ ప్రోగ్రాం సభ్యులకు సత్కారం

కాచిగూడ: వైశ్య హాస్టల్ ట్రస్టబోర్డు, వైశ్య హాస్టల్ కమిటీ పేద ఆర్యవైశ్య విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ అందిస్తూ వారి విద్యాభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమని ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ అన్నారు. వైశ్య హాస్టల్ ద్వారా పేద విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడుతున్న బృహత్తర కార్యక్రమానికి ఎడ్యూకేషన్ అసిస్టెంట్ ప్రోగ్రాం (ఈఏపీ) సభ్యులు చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు. ఈఏపీ సభ్యులు చేస్తున్న సేవలకు గుర్తింపుగా వారిని కాచిగూడలోని వైశ్య హాస్టల్ ప్రాంగణంలో ఘనంగా సత్కరించి అభినందించారు. అనంతరం సభ్యులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. వైశ్య హాస్టల్ ట్రస్టబోర్డు చైర్మన్ జి.ధనుంజయ్, ప్రొ. కసిరెడ్డి వెంకట్‌రెడ్డి, జి.చంద్రయ్య, విశ్వనాథం నాగేష్, కూర రఘువీర్, ఉప్పాల రాజేశ్వర్, పబ్బతి రవి ప్రసన్న కుమార్, పి.రాజేశ్వర్ రావు, కొత్తూరు జయప్రకాష్ రామ్, కూర జయరాములు గుప్తా, మ్యాడం దయాకర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం మత గురువు సయ్యద్ ఆలీ కుందుమిరి సాహెబ్ మృతి



ముషీరాబాద్: ముషీరాబాద్‌కు చెందిన ముస్లిం మత గురువు సయ్యద్ ఆలీ కుందుమిరి సాహెబ్(87) శుక్రవారం గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, యువ నేత ముఠా జైసింహ, మాజీ ఎమ్మెల్యే మోజోమ్‌ఖాన్, ఎంబీటీ అంజత్‌ఉప్లా ఖాదర్, ముషీరాబాద్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు డా. మినాజ్, బీఆర్‌ఎస్ నాయకులు షాహెద్, మున్వర్‌చాంద్, జాఫర్ తదితరులు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన అంతక్రియలు పటాన్‌బస్తీలోని శ్మశానవాటికలో నిర్వహించారు.

రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

కాచిగూడ: రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. రైల్వే హెడ్‌కానిస్టేబుల్ సమ్మయ్య తెలిపిన వివరాల ప్రకారం... యాకుత్‌పుర – డబిల్‌పుర రైల్వే స్టేషన్ల మధ్య గుర్తుతెలియని వ్యక్తి (60) పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆలయం ఎదుట.. మురుగు పారదిక.!

వినాయక చవితికి ఒకరోజు ముందే పరిష్కారం కావడంపై భక్తుల హర్షం



ఆర్టీసీ క్రాస్‌రోడ్డులోని శ్రీలక్ష్మీగణపతి దేవాలయం ఎదుట డ్రైనేజీ పనులను చేయిస్తున్న కార్పొరేటర్ పావని

సాక్షి ఎఫెక్ట్..

చిక్కడపల్లి: 'ఆలయంలోకి వెళ్లాలంటే.. డ్రైనేజీ దాటాల్సిందే.!'అనే శీర్షికతో 'సాక్షి'దినపత్రికలో శుక్రవారం ప్రచురితమైన కథనానికి జీహెచ్‌ఎంసీ, వాటర్‌వర్క్స్ సీవరేజీ బోర్డు అధికారులు స్పందించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఏఈ సలాం, మేనేజర్ కృష్ణమోహన్, గాంధీనగర్ కార్పొరేటర్ పావని సమస్యను పరిశీలించారు. యుద్ధప్రతిపాదికన మరమ్మతులు చేయించారు. ఈ సమస్య పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని కార్పొరేటర్ పావని అధికారులను ఆదేశించారు. నిత్యం ఆలయ ఎదటు మురుగు పారడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడేవారని ఈఓ లక్ష్మారెడ్డి అన్నారు. ఈ సమస్యను 'సాక్షి'వెలుగులోకి తీసుకురావడంతో ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించారన్నారు. ఈ సమస్యకు తాత్కాలిక పరిష్కారం చూపారన్నారు. వినాయక చవితికి ఒకరోజు ముందే డ్రైనేజీ సమస్య పరిష్కారం అయ్యేలా చేసిన 'సాక్షి'కృతజ్ఞతులు తెలిపారు.

డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తా




ముషీరాబాద్: పటాన్ బస్తీలో నెలకొన్న డ్రైనేజీ సమస్య పరిష్కారానికి ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్ నిధులను విడుదల చేయిస్తానని యువజన కాంగ్రెస్ కమిటీ రాష్ట ప్రధాన కార్యదర్శి అరవింద్‌కుమార్‌యాదవ్ అన్నారు. స్థానికు ప్రజల ఫిర్యాదు మేరకు శుక్రవారం ఆయన డ్రైనేజీ మ్యాన్‌హోళ్లను పరిశీలించారు. బాపూజీనగర్‌లో త్వరలో బస్తీ దావాఖానా ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మినాజ్, శ్రీనివాస్‌యాదవ్, రాజ్‌దీప్, జీఎస్ చారి, నాగభూషణంగౌడ్, రామకృష్ణ, శ్రీకాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రూ.250 కోట్ల పెండింగ్ బిల్లులను చెల్లించండి

కాచిగూడ: పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించాలని ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్స్, వైకుంఠధామం నిర్మాణ కాంట్రాక్టర్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం నాంపల్లిలోని పురపాలక పరిపాలన శాఖ కమిషనర్‌ను, ప్రజారోగ్య సాంకేతిక శాఖ చీఫ్ ఇంజినీర్లను కలిసి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల తమ బిల్లులు ఆగిపోయాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 2021లో సమీకృత మార్కెట్లు, వైకుంఠధామాల నిర్మాణం కోసం టెండర్లు వేసినట్లు కాంట్రాక్టర్లు తెలిపారు. బ్యాంకుల నుంచి లోన్స్ తీసుకొని సుమారు 80శాతం వరకు పనులు పూర్తి చేశామని వివరించారు. రెండేళ్లుగా బిల్లులు రాకపోవడంతో పనులు నిలిపివేశామని పేర్కొన్నారు. ఇప్పుడు బ్యాంకుల నుంచి తీసుకున్న లోన్లు చెల్లించలేక అప్పుల పాలయ్యామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ బాధను అర్థం చేసుకుని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకుని పెండింగ్‌లో ఉన్న రూ.250 కోట్ల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్లు రవీందర్‌రావు, రుషికేశ్వర్‌రావు, వెంకటేశ్వర్‌రావు, సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

హౌసింగ్ బోర్డు స్థలాలు కబ్జా చేశారు

హైడ్రాకు సీపీఎం నేతల ఫిర్యాదు



కబ్జాకు గురైన స్థలాన్ని చూపిస్తున్న సీపీఎం నాయకులు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: బాగ్‌లింగంపల్లిలో హౌజింగ్ బోర్డు స్థలాలు కబ్జాకు గురయ్యాయని సిపిఎం నగర కార్యదర్శి ఎం.శ్రీనివాస్, ముషీరాబాద్ జోన్ కార్యదర్శి దశరథ్, డీవైఎఫ్ఐ నాయకులు మహేందర్, కె.రమేష్ ఆరోపించారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లిలోని ఎంఐజీలో కబ్జాకు గురైన స్థలాన్ని వారు పరిశీలించారు. ఓ వ్యక్తి ఎంఐజీలోని సుమారు 1300 గజాల పార్కుకు కేటాయించిన స్థలాన్ని ఆక్రమించుకుని వ్యాపారాలు కొనసాగిస్తున్నాడని సీపీఎం నగర కమిటీ, ముషీరాబాద్ సీపీఎం నాయకులు హౌజింగ్ బోర్డు అధికారులకు ఫిర్యాదు చేయడంతో పాటు సిటీ సివిల్ కోర్టులో కూడా కేసు వేశారు. ఈ కేసు విషయంలో కోర్టు కూడా ఇది హౌజింగ్ బోర్డుకు చెందిన స్థలమేనని కబ్జాకు గురి చేసిన వ్యక్తి నకిలీ దస్తావేజులు సృష్టించారని ఆరోపిస్తూ తీర్పు ఇచ్చారన్నారు. సీపీఎం నగర కమిటీ ఆధ్వర్యంలో ఐదు రోజుల క్రితం హైడ్రా కమిషనర్‌ను కలిసి దీనిపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కోర్టుకు సంబంధించిన వివరాలతో పాటు కబ్జాకు గురైన విషయాలను కూడా కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లామన్నారు. కోర్టు తీర్పు ఇచ్చినా ఈ స్థలం స్వాధీనం విషయంలో హౌజింగ్ బోర్డు అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తూ స్వాధీనం చేసుకోవడం లేదని సీపీఎం నగర కార్యదర్శి ఎం.శ్రీనివాస్ ఆరోపించారు.

బీజీయూఎస్ నల్లకుంట కన్వీనర్‌గా రాంజగదీశ్



నల్లకుంట: భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి(బీజీయూఎస్) నల్లకుంట కన్వీనర్‌గా ఎస్.రాంజగదీశ్ ముదిరాజ్ నియమితులయ్యారు. ఈ మేరకు భాగ్యనగర్ గణేష్ ఉత్సవం సమితి అంబర్‌పేట నియోజక వర్గం కన్వీనర్ ఆనంద్ గౌడ్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. అలాగే కో-కన్వీనర్‌లుగా మాచర్ల అర్జున్, శిరీష, మల్లికార్జున్‌లను నియమించారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్‌రెడ్డి, సురేష్‌యాదవ్, మధుయాదవ్, పాతకోటి మహేష్, గోపి తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధికి రూ.2 లక్షల విరాళం

కాచిగూడ: వరద బాధితుల సహాయార్థం రెండు తెలుగు రాష్ట్రాలకు వీబీజీ, ఎంఎంఎస్ సంస్థలు రూ.2 లక్షల విరాళం ప్రకటించాయి. త్వరలోనే తెలంగాణ, ఏపీ ముఖ్యమంత్రులను కలిసి సీఎం సహాయనిధికి ఒక్కొక్క లక్ష చొప్పున అందజేయనున్నట్లు మడిపడిగ రాజు శుక్రవారం తెలిపారు.

భైరు మల్లయ్య స్ఫూర్తితో పోరాటం చేస్తాం



సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో భైరు మల్లయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వెంకటరమణ

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధుడు, కల్లుగీత కార్మిక సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు భైరు మల్లయ్య స్ఫూర్తితో కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాటం చేస్తామని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల వెంకటరమణ అన్నారు. శుక్రవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో భైరు మల్లయ్య 4వ వర్థతి సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మేకపోతుల వెంకటరమణ మాట్లాడుతూ... మల్లయ్య గీతా కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసి గొప్ప యోధుడని కొనియాడారు. దున్నేవాడికి భూమి, గీచే వాడికి చెట్టు అనే నినాదంతో తెలంగాణ రైతంగ సాయోధ పోరాటంలో పాల్గొన్నారన్నారు. వేలం పాట రద్దు, సొసైటీల ఏర్పాటు, ఎక్స్‌గ్రేషియా, ఫించన్ తదితర సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టీపీఎస్‌కే అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు, ఆర్.శ్రీరామ్‌నాయక్, జి.నరేష్, రాణాప్రతాప్, ఇందిరా, రజిత, పొన్నం రాజయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మలిదశ ఉద్యమంలో జిట్టా సేవలు చిరస్మరణీయం

ముషీరాబాద్: తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలకంగా పాల్గొని ధూంధాం కళాకారులకు అండగా నిలబడ్డ తెలంగాణ ఉద్యమకారుడు భువనగిరి ముద్దుబిడ్డ జిట్టా బాలకృష్ణారెడ్డి అకాల మృతికి టీజేఎస్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు నర్సయ్య, ఉపాధ్యక్షుడు జైపాల్‌రెడ్డి నరసయ్య సంతాపం తెలిపారు. మలిదశ ఉద్యమంలో ధూంధాం కళాకారులను ప్రొత్సహించి వేదికలను ఏర్పాటు చేస్తూ ప్రత్యేక ఏర్పాటులో కీలక భాగమయ్యారని అన్నారు. ఆయన సేవలు చిరస్మరణీయమని అన్నారు.



ముషీరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ



నాయిని అల్లుడు వి.శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో మట్టి వినాయకులను పంపిణీ



ఎంఐజీ పార్కులో మట్టి గణనాథులను పంపిణీ చేస్తున్న రాంబాబుయాదవ్



పాతనల్లకుంటలో విగ్రహాలను పంపిణీ చేస్తున్న డీఎంసీ మారుతిదివాకర్



రాంనగర్ చౌరస్తాలో మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

మట్టి గణనాథులను పూజిద్దాం

అంబర్‌పేట, ముషీరాబాద్ జోన్ పరిధిలో శుక్రవారం మట్టి గణపతి విగ్రహాలను ప్రజాప్రతినిధులు, అధికారులు పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణనాథుల పూజ ఉత్తమం అని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పేర్కొన్నారు. శుక్రవారం బాగ్ అంబర్‌పేటలోని ఎస్‌బీఐకాలనీ పార్కులో కార్పొరేటర్ బి.పద్మావెంకట్‌రెడ్డితో కలిసి ప్రజలకు మట్టి గణనాథులను పంపిణీ చేశారు. జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో పంపిణీ చేస్తున్న మట్టి గణపతులను ప్రజలు స్వీకరించాలని కోరారు.

– అంబర్‌పేట, ముషీరాబాద్ జోన్ బృందం



పద్మకాలనీలో మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న రితీష్‌కుమార్



గోల్నాకలో మట్టి గణపథులను పంపిణీ చేస్తున్న కార్పోరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్



అంబర్‌పేటలో మట్టి గణ నాథులను పంపిణి చేస్తున్న ఆర్య వైశ్య సంఘం నాయకులు



మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేస్తున్న కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమా



ఎస్‌బిఐ కాలనీలో పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పద్మా వెంకట్‌రెడ్డి



అంబర్‌పేటలో పంపిణీ చేస్తున్న కార్పోరేటర్ విజయకుమార్‌గౌడ్